
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

# వందే! వాసుదేవం

**-భమిడిపాటి సోమయాజి**



ఆ రోజు ఆదివారం. మైత్రి టీవీలో సినిమా చూస్తోంది.

తన ఫ్రెండ్ ఉష, భర్తతోసహా ఊడి పడింది.

"కాకినాడ నుండి ఎప్పుడు వచ్చావే" అంటూ ఆప్యాయతగా దగ్గరికి తీసుకుంది మైత్రి.

"కాకినాడ నుంచి ఎప్పుడు వచ్చానో చెపితే నువ్వు కారుకూతలు కూస్తావు! ముందు కొంచెం మంచినీళ్లు పట్టుకురా చెపుతాను" అంది ఉష.

"ప్రతీదీ గుంభనే నీకు! చిన్నప్పట్నుంచి అంతే నువ్వు!" అంది మైత్రి.

"చూడూ ముందు మా ఆయన్ని కూడా కొంచెం మంచినీళ్లు తాగనీ. ఆయన అసలే అమాయకుడు. నీ ధాటికి తట్టుకోవాలి కదా! ఎందుకేనా మంచిది. ఒక చెంబుతో మంచినీళ్లు తెచ్చిపెట్టు. అవసరమైతే తాగుతుంటాం" అంది ఉష.

"సరే ఇంక మొదలుపెట్టు నీ కథ" అంది మైత్రి.

"కాకినాడ నుంచి హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాం. ఆరునెలల క్రితమే ఇక్కడికి వచ్చేశాం. కానీ ఇల్లు కట్టించడంలో పడి నిన్ను కల

## ఏనుగు-ఈగ

''ఏనుగుకీ, ఈగకీ మధ్య తేడా ఏమిట్రా?'' అడిగారు మాస్టారు.

''ఏనుగుకి తోక వుంటుంది సార్. ఈగకు ఉండదు'' చెప్పాడు నవీన్.

''ఈగ ఎగురుతుందిగానీ ఏనుగు ఎగర లేదు సార్'' చెప్పాడు అఖిల్.

''ఒరేయ్ భార్గవ్! నువ్వు చెప్పరా?'' అడిగారు మాస్టారు.

''ఈగ ఏనుగుపై కూర్చుంటుంది సార్. కానీ ఏనుగు ఈగపై కూర్చోలేదు కదా సార్'' చెప్పాడు భార్గవ్.

## ఫిర్యాదు

''నేను గత పదేళ్ళుగా వైద్యం చేస్తూ మందులు కూడా నేనే ఇస్తున్నాను. ఏ ఫిర్యాదూ రాలేదు'' అన్నాడు డాక్టర్ అయోమయం.

''పోయిన వాళ్లొచ్చి ఫిర్యాదెలా చేస్తారు లెండి'' అన్నాడు రోగి.

## వ్యాకోచం


క్లాసులో ఫిజిక్స్ లెసన్ చెబుతున్నాడు ఉదయ్‌శేఖర్. ఏదో జ్ఞాపకానికి వచ్చి లేచి నిల్చున్నాడు శ్రీధర్. ఏమిటన్నట్లు చూసాడు ఉదయ్‌శేఖర్.

''సార్! నిన్న మీరు లెసన్ చెబుతూ ఉష్ణం సోకితే వస్తువు వ్యాకోచిస్తుందని అన్నారు గదా'' అడిగాడు శ్రీధర్.

''అవును.''

''నిన్న నేను ఓ కొవ్వొత్తిని వెలిగించి తెల్ల కాగితం దగ్గర పెట్టాను. ఆ కాగితం వ్యాకోచించి పెద్దదవ్వాలికదా. కానీ అదేమో కాలిపోయింది మరి.''

**-కె.నాగేశ్వరరావు (విజయవాడ)**




వలేకపోయాం'' అంది ఉష.

"మరి కనీసం ఫోన్ చెయ్యకపోయావా!"

"ఉండవే బాబూ! ఆ పాయింటుకి వస్తున్నా. ఫోన్ చేస్తే ఈ నెంబర్ మారినది అని మెసేజ్ వినపడేది. మళ్లీ ఇల్లు కట్టించడం హడావిడి" అంది ఉష.

"సర్లే! నీతో అనవసరం! ఏమిటా శుభలేఖలు గృహప్రవేశానివా! ఇచ్చెయి. మళ్లీ మరచిపోయి వెళ్లిపోతావేమో" అని ఒక శుభలేఖ లాక్కుంది మైత్రి.

"ఉండవే పేరు రాసి ఇస్తాను."

"పేరు కూడా మరచిపోయుంటావు" అంది మైత్రి.

"తల్లీ! పేర్లు జ్ఞాపకం ఉన్నాయి. పెళ్లి ముందు ఉషవి. పెళ్లి తర్వాత ఉషావాసుదేవ్. అన్నీ జ్ఞాపకం ఉన్నాయి. చిన్నప్పట్నుంచీ ఇంతే నువ్వు. చిన్న తేడా వస్తే చాలు ఇదే వరస నువ్వు!" అంది ఉష.

"నువ్వూ మీ ఆయన ఉండండి. మా ఆయన కూడా వచ్చేస్తారు. ఈ రాత్రి సరదాగా నలుగురూ భోజనం చేద్దాం" అంది మైత్రి.

"ఇంకా చాలా పిలుపులు ఉన్నాయి. గృహప్రవేశం ముందు రోజే వచ్చెయి మీ ఆయన్ని తీసుకుని. నీవు గోమాతలాంటిదానవు. గృహప్రవేశానికి గోవు ఎంత ముఖ్యమో చెప్పక్కర్లేదు కదా!" అంది ఉష.

"నీకు ఇల్లు కట్టెయ్యగానే కళ్లు నెత్తిమీదకి వచ్చేశాయి. నన్ను పశువుతో పోలుస్తున్నావు" అంది మైత్రి.

"మేమంతే చిన్నప్పట్నుంచీ! మీరేమీ అనుకోకండి" అంది ఉష భర్తవైపు తిరిగి.

"అనుకుని ఏ లాభం! ఎప్పట్నుంచో అయిన అలవాటుకి" అన్నాడు నవ్వుతూ ఉష భర్త.

"మీ ఆయన కూడా చతురుడే" అన్నది మైత్రి.

"ఆ కాకపోతే మరి. మీ ఆయన్ని తప్పకుండా గృహప్రవేశానికి రమ్మని తన మాటగా చెప్పమని, చెప్పకుండా బయల్దేరుతున్నారంటే మరి చతురులు కారని ఎలా చెప్పగలం!" అంది ఉష.

"సారీ అండి. నా పిలుపుగా మీ ఆయనకి చెప్పండి. మళ్లీ ఎలాగూ ఆయనతో ఫోన్లో చెపుదామని ఇప్పుడు చెప్పలేదు. ఏమనుకోకండి!" అన్నాడు ఉష భర్త.

***

వాసుదేవ్ ఇంటికి వచ్చేసరికి రాత్రి చాలా లేటయింది.

వస్తూనే టేబుల్ మీదున్న శుభలేఖ చూసి "ఎవరిదీ!" అని అడిగాడు మైత్రిని.

అన్ని వివరాలు చెప్పి "కనీసం ఒక వెయ్యి రూపాయలు పెట్టి మంచి ప్రెజెంట్ ఇవ్వాలి" చెప్పింది మైత్రి.

ఆ రాత్రి వాసుదేవ్‌కి నిద్ర పట్టలేదు. మైత్రి ఎన్నోసార్లు చెప్పింది 'మనం కూడా ఒక ఇల్లు కడదామని, కనీసం ఒక చిన్న అపార్ట్‌మెంటేనా కొందామని!'

కానీ, వాసుదేవ్‌కి భయం. కనీసం అయిదు లక్షల్లేకుండా ఒక మోస్తరు ఎపార్ట్‌మెంట్ రాదు. అంత డబ్బు ఖర్చు పెట్టి అప్పుల్లో పడిపోతే మళ్లీ బయటపడలేమేమో అని. మైత్రి కోరిక తీర్చాలనే ఉంది.

అర్థాంగి కోరిక తీర్చాలని ఏ మగాడికుండదూ!

పొద్దున్న కాఫీ తాగేటప్పుడు మైత్రి మెల్లిగా మొదలుపెట్టింది.

"చూడండి మా ఉష. మొన్న ఆర్నెల్లక్రితమే హైదరాబాద్ వచ్చి అప్పుడే ఇల్లు కట్టించేసింది తన భర్త చేత."

"ఉష భర్తా ఇల్లు కట్టింది! నేను తాపీమేస్త్రీ కట్టాడేమో అనుకున్నాను" అన్నాడు వాసుదేవ్ కొంచెం మైత్రి సీరియస్‌నెస్ తగ్గించడానికి.

"సమయం సందర్భం లేకుండా జోక్స్ వేయకండి!" అంది మైత్రి.

"సారీ! చెప్పు!" అన్నాడు వాసుదేవ్.

"మొన్న పుట్టింటికి వెళ్లినప్పుడు మా అమ్మ కూడా చెప్పింది ఇల్లు కట్టుకుంటే కనీసం ఏభై వేలు సాయం చేస్తామని. మీరు ఎలాగైనా ఒక ఇల్లు, మనం శాశ్వతంగా ఉండేందుకు ఏర్పాటు చేయండి" అన్నది మైత్రి.

"నేనూ అదే ఆలోచిస్తున్నాను. మొన్న మా ఫ్రెండ్ ఒకతను అమెరికా వెళ్లిపోయాడని చెప్పాను జ్ఞాపకం ఉందా! అతని ఎడ్రస్ కూడా సంపాదించాను.

అతన్ని కొంచెం సహాయం చేయమని అడుగుతాను. ఎలా అయినా నీ కోరిక తీరుస్తాను." అన్నాడు వాసుదేవ్.

'ఫర్వాలేదు. ఒకసారి ఆయన మనస్సులో ఏదైనా పడితే, ఆ పని అయిపోతుంది!' అని మైత్రి మనస్సు కొంచెం స్థిమితపడింది.

రెండు రోజుల తరువాత ఊర్నుంచి వాసుదేవ్ బాబయ్యగారు హైదరాబాద్ వచ్చి ఏదో లాడ్జిలో

దిగి, అక్కడికి రమ్మని వాసుదేవ్‌కి ఫోన్ చేశారు.

"ఆయన మన ఇంటికి రాకుండా వెళ్లిపోవడమే మిటి? సాయంకాలం నేనూ వస్తాను. మన ఇంటికి ఆయన్ని తీసుకువద్దాం!" అన్నది మైత్రి.

"ఆయన పెద్ద పండితుడు. జ్యోతిష్యంలో దిట్ట. ఒకవేళ ఆయనకు రావడం కుదరదేమో, ఎందుకైనా మంచిది. మన జాతకాలు పట్టుకురా. ఒకసారి ఆయనకు చూపిద్దాం. జాతకంలో గృహ యోగం ఉందో లేదో కనుక్కుందాం" అన్నాడు వాసుదేవ్.

***

సాయంకాలం లాడ్జికి వెళ్లారు. ఈసారి వచ్చిన ప్పుడు తప్పక ఇంటికి వస్తానన్నారు ఆయన.

జాతకాలు చూసి ఒక ఏడాది లోపులో ఇల్లు కడతారనీ, తాను దగ్గర ఉండి గృహప్రవేశం చేయి స్తానని చాలా ఉత్సాహంగా నవ్వుతూ చెప్పారా యన.

మైత్రి ఏనుగెక్కినంత సంబరపడింది.

తర్వాత వాసుదేవ్ తన అమెరికా మిత్రుడ్ని ఇంటి విషయంలో సహాయం చేయమని అడి గాడు.

అతను తన స్థలం రెండు వందల గజాలున్నది ఒకటి ఉన్నదని ఆ వివరాలు అన్నీ ఇస్తూ వాసుదే వ్‌కి నచ్చితే అది తీసుకుని ఇళ్లు కట్టుకోమన్నాడు.

ఆ విషయం విని ఆశ్చర్యపోయింది.

"ఈ రోజుల్లో కూడా ఇటువంటి మిత్రులున్నా రంటే నమ్మలేకపోతున్నానండి."

వాసుదేవ్ ఇదే మంచి సమయమని ఒక జోక్ యథాశక్తి పేల్చాడు.

"నువ్వు పులుసులో గరిటిలాంటి దానివి. గరిటి అస్తమానూ పులుసులోనే ఉంటుంది కానీ దాని రుచి మాత్రం తెలుసుకోలేదు. నీ పేరు మాత్రం మైత్రేగానీ, నీకు స్నేహం యొక్క గొప్పతనం తెలి యదు."

"సర్లెండి పెద్ద గొప్ప!" అంది మైత్రి.

"రేపు ఆదివారం వెళ్లి ఆ స్థలం ఒకసారి చూసొద్దాం" అన్నాడు వాసుదేవ్.

ఉష గృహప్రవేశానికి వెళ్లినప్పుడు మైత్రి అంది ఉషతో-

"ఉషా! నువ్వు కూడా తొందర్లో గోమాత అవు తావు."

"అర్థమయింది. నేను మొన్నే విన్నాన్లే మీరు శంకుస్థాపన చేశారని. నేను పశువునైనా ఫర్వాలేదు. మీరు ఇల్లు కట్టుకోవడమే కావాలి నాకు" అంది ఉష ప్రేమగా.

***

కొంత కాలానికి మైత్రి చిరకాలపు కోరిక నెరవే రింది.

గృహప్రవేశానికి చాలామంది వచ్చారు. ప్రత్యే కంగా వాసుదేవ్ అమెరికా మిత్రుడు కూడా వచ్చాడు.

గృహప్రవేశం చాలా బాగా జరిగింది. జాతకం చెప్పిన వాసుదేవ్ బాబయ్యగారు కూడా వచ్చి దంపతులను ఆశీర్వదించారు.

గృహప్రవేశం అయిన మర్నాడు, మైత్రి వసు దేవ్ బాబయ్యగార్ని అడిగింది.

"మాకు ఇంకొక ఇల్లు కట్టే యోగం ఏదైనా ఉందా!" అని.

ఆయన నవ్వుకున్నారు మనిషికి సంతృప్తి ఉండదని.

"ఏమిటీ బాబయ్యా! నవ్వుతున్నావు" అంటూ వాసుదేవ్ వచ్చాడు.

"అబ్బాయి నీకో చిన్న రహస్యం చెపుతాను విను. మనిషికి ఆత్మవిశ్వాసం ఉండాలే కానీ ఏ పనైనా సాధించగలడు. ఆత్మవిశ్వాసంతోపాటు పట్టుదల, పట్టుదలతో పాటు అదృష్టం, అన్నింటినీ మించి భగవంతుని దయా ఉంటే ఎన్ని ఇళ్లయినా కట్టవచ్చు. ఇప్పుడు చెపుతున్నాను. అసలు నీ జాతకంలో వివరాలు పూర్తిగా లేవు. ఆ విషయం ముందే చెపితే, ఈ రోజు మనం ఇలా గృహప్ర వేశం సందర్భంగా కలవలేకపోదుము. అదీ గాక జాతకాలు కూడా పుట్టిన టైమ్ సరిగ్గా తెలిస్తేనే పండితులు చెప్పేవి యదార్థమవుతాయి. అలాగని ప్రతీ దానికీ జాతకం జాతకం అని కాలయాపన చేయడం మంచిది కాదు"-

అని మైత్రికేసి తిరిగి "అమ్మాయి విన్నావు కదా! దీన్నిబట్టి ఎన్నిళ్లయినా కట్టవచ్చు అని తెలు సుకో" అన్నారు.

దంపతులు ఆయన కాళ్లకి ఇంకోసారి దండం పెట్టారు కృతజ్ఞతాపూర్వకంగా మనసులో ఆయన విజ్ఞతను మెచ్చుకుంటూ.

ఒక ఆర్నెల్ల తర్వాత, వాసుదేవ్ మైత్రితో అన్నాడు-

"మనం మేడ వేసేటప్పుడు చుట్టూ పిల్లర్స్ వేసి కడితే పైన ఏరియా ఎక్కువ వస్తుంది కదూ! ఎలాగైనా మనం తొందర్లో మేడ కూడా కట్టేద్దాం."

ఆ మాటలు విన్న మైత్రి సంతో షంతో "వందే వాసుదేవం!" అంది.

★



## ఎందుకో మరి

ఒకప్పటి అందాలనటి సోనాలీబెంద్రే ఇప్పుడు సినిమాల్లో నటించడం తగ్గిపోయింది. ఇది రాబోయే వరుస విజయాలకి గ్యాప్ అను కోవాలో, లేక ఆమె వైవాహిక జీవితంలో మాధుర్యం కోసం ఇలా నటించడం తగ్గిం చిందో తెలియడం లేదని అభిమానులు అంటు న్నారు. ఇదిలా ఉండగా సోనాలీ మాత్రం 'అనా హత్' చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకి రాబో తున్నానని, నేనేమీ ప్రేక్షకులకి దూరం కాబో వడం లేదంటోంది. అమోల్ పాలేకర్ రూపొం దిస్తున్న ఈ చిత్రం ఫెమినిజంకి సంబంధిం చింది. ముందు ముందు నేను నటించబోయే చిత్రాలు దీనికి సరిసమానంగా ఉంటాయి' అని చెబుతున్న సోనాలీ మాటలు ఎంతవరకు నమ్మ వచ్చో సినిమా పూర్తయితేగానీ చెప్పలేం.

